1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే

నవతెలంగాణ -పెద్దవూర



మండలంలో ఉన్న 26 గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ నీళ్ల పై చేస్తున్న ఇంటింటికి సర్వే బుధవారం కొనసాగింది. చేరుకుంది.గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరద తాగునీటి సర్వే ముమ్మరంగా సాగుతుంది. మండలంలోని చింతపల్లి, చలకుర్తి, వెల్మగూడెం, పెద్దవూర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి సర్వే చేపడుతున్నారు. మూడు రోజుల నుంచి ఉపాధిహామీ,ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల అధికారులు ఇంటింటా నీటి సర్వే చేపట్టాలసి ఉండగా కేవలం పంచాయతీ కార్యదర్శులు మాత్రమే సర్వే నిర్వహిస్తున్నారు.ప్రతి నల్లాను పరిశీలిస్తూ నేరుగా ప్రతి ఇంటికి వెళ్లి,ఇంటి యజమానితో మాట్లాడుతూ తనిఖీ బృందం ఫొటోస్ సైతం తీయాల్సి ఉండగా ఒక పంచాయతీ కార్యదర్శి మాత్రమే సర్వే నిర్వహిస్తుండడం విశేషం.

ఫీజుల దోపిడీని అరికట్టాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ఫీజుల దోపిడీ వల్ల పేద విద్యార్థుల తల్లిదండ్రులు బలవుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల తరఫున మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకి తొత్తులుగా వ్యవహరించడం వల్ల ప్రాఠశాల ఆవరణలోనే పుస్తకాలు, నోట్ బుక్స్, షుఉస్, బెల్టులు, టైలు, యూనిఫామ్ అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. వెంటనే సీఎం స్పందించి ప్రైవేటు పాఠశాలల అక్రమ దందాలపై సమీక్షా సమావేశం నిర్వహించి వారిపై చర్యలు తీసుకొని పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌస్,జల్లా వెంకటేశ్వర్లు, సైదరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

అంతా నిర్లక్ష్యం..!

- ఫిల్లర్ల కే పరిమిత మైన బట్టుగూడెం పాఠశాల నిర్మాణ పనులు
- రెండేండ్లయినా మొదలు పెట్టని తెప్పల మడుగు పాఠశాల నిర్మాణం
- పర్యవేక్షణ లోపం.. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- అసంపూర్తి పనులతో విద్యార్థులకు అవస్థలు

వేసవి సెలవుల అనంతరం పాఠశాలు పునః ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలు మాత్రం సమస్యల లోగిళ్లుగానే దర్శనమిస్తున్నాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 'మనఊరు-మనబడి, మనబస్తీ-మనబడి' పథకాన్ని చేపట్టింది. కానీ ఈ పథకం ద్వారా చేపట్టిన పనులు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారాయి. పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలైన టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతులు, అదనపు తరగతి గదుల నిర్మాణం, కిటికీల మరమ్మతులు, విద్యుత్ మరమ్మతులు, గదులకు రంగులు వేయడం తదితర పనులతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మాణం పనులు చేపట్టడానికి అధికారులు చేపట్టిన పనులు పెద్దవూర మండలం లో 20 శాతం మాత్రమే పూర్తయ్యాయి.



బట్టుగూడెంలో నిధులు లేక నిలిచిన పాఠశాల నిర్మాణం పనులు

నవతెలంగాణ -పెద్దవూర

అప్పటి బీఆర్ఎస్ 2022 మార్చి 8న మనఊరు-మనబడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి 2022 వేసవి సెలవుల్లో పనులు ప్రారంభించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే మండలం లో ఆనుకున్న స్థాయిలో పనులు జరగడం లేదు. పనులు చేపట్టి రెండేళ్ల గడిచినా కేవలం,8 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మండలంలో 15 పాఠశాలల్లో పనులు పడకేశాయి. మండలం లోని తెప్పలమడుగులో రెండేళ్ల దాటినా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు..కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభం కాగా, మరికొన్నింటిని పనులు పునాది దశలోనే ఉన్నాయి. ఈ పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, రూ. 30 లక్షలు పైబడిన పనులను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లు చేపడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యమో, కాంట్రాక్టర్ల అలసత్వమో కానీరెండేళ్ళ తెప్పలమడుగు పాఠశాల నిర్మాణం పనులు మొదలు కాలేదు.ఈ విద్యా సంవత్సరం ఇంత వరకు పనులలో పురోగతి కనిపించడం లేదు.

రూ. 6. కోట్లు 50, లక్షలు నిధుల కేటాయింపు..

నాగార్జున సాగర్ మున్సిపాలిటీలో హిల్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు రూ.43,60507, పైలాన్ ప్రాథమికపాఠశాలకు రూ.36,27206,పైలాన్ ఎస్‌వీఏఆర్ మోడల్ స్కూల్ రూ.82,14919, పైలాన్‌గాంధీ బజార్ ప్రాదమికొన్నత పాఠశాల రూ.20,38069, పెద్దవూర మండలం లో బసిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.81,18087, చిన్నగూడెం రూ.8,87315, గర్నెకుంట రూ.20,68446, కొత్తగూడెం రూ.15,43652, తెప్పల మడుగు రూ.28,96284, వెల్మగూడెం రూ.9,64754, చలకుర్తి రూ.10,05256, మళ్ళావాని కుంట తండ రూ.11,32533, పాల్తీ తండ రూ.24,14030, పర్వేదుల రూ.37,05133, పూల్యతండ రూ.9,38492, పులిచర్ల ప్రాథమిక పాఠశాలరూ.27, 45317, పులిచర్ల జెడ్‌పిహెచ్ఎస్ రూ.39,35760, రామన్నగూడం రూ.10,85825, ఈదుల గూడెం రూ.20,68496, పెద్దవూర ప్రాథమిక పాఠశాల రూ.27,87244, పోతునూరు ప్రథమి కోన్నత పాఠశాల రూ.14,19375, జెడ్ పి హెచ్ ఎస్ పెద్దవూర రూ.66,23831,మొత్తం 24 పాఠశాలలకు 6.50 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది.

అందులో మల్లవాని కుంట తండ, రామన్నగూడెం పాఠశాలలు విద్యార్థులు రాక మూత పడ్డాయి. మొదటి విడతలో పనులు చేసిన వాటికి సరిపోకుండా నిధులు మంజూరు కాక పోవడం తో కాంట్రాకటర్లు పనులు నిలిపి వేశారు. ఇప్పటివరకు కొత్తగూడెం, చిన్నగూడెం పోతునూరు కుంకుడు చెట్టు తండా పాఠశాల పనులు పూర్తయ్యాయి. బట్టుగూడెం పాఠశాల నిర్మాణం పనులు నిధులు లేక సగం లోనే నిల్చి పోయింది. మండలంలో 14 బడుల్లో పనులు పూర్తి కాలేదు. నిధులు లేక పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంలా ఆగిపోయాయి. అయితే మండల విద్యాధికారి మాత్రం 60 శాతం పూర్తి అయినట్లు చెపుతున్న వాస్తవంగా 50 శాతం కూడా పురోగతి కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు పనులు వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం..
ఎంఈఓ బాలు నాయక్,పెద్దవూర



నిధులు ఆగిపోవడం తో పనులు నిల్చి పోయాయి.మండలం మన ఊరు మన బడి కార్యక్రమం కింద 24 పాఠశాలలను ఎంపిక చేశాము. వీటికి సంబంధించి నిధులు మంజూరు అయ్యాయి. ఇప్పటివరకు 10 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. రంగులు కూడా వేశాం.

బడీడున్న ప్రతి పిల్లవాడు బడిలోనే ఉండాలి

- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 1800 పాఠశాలల్లో పనులు
- విద్యార్థులకు రెండున్నర లక్షల దుస్తుల పంపిణీ
- కలెక్టర్ దాసరి హరి చందన

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా బుధవారం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా కలెక్టర్ దాసరి చందన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ , పుస్తకాలను పంపిణీ చేశారు.బడీడు ఉన్న ప్రతి పిల్లవాడు,అమ్మాయి బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ బడిబాట పేరున పిల్లలఅందరిని ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయించుకోవడమే కాకుండా, వారికీ అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సుమారు 2.50 లక్షల దుస్తులను కుట్టించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 1800 పాఠశాలల్లో పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కొత్త తరగతి గదులను నిర్మించామని, డైనింగ్ హాలుకు పెయింటింగ్ పనులు రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. విద్యార్థులు మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకో వాలని, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులలో టాయిలెట్లను శుభ్రంగా ఉంచుకునే విషయంపై అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభా వంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, గతంతో



పోలిస్తే ఇప్పుడు పాఠశాలల్లో సౌకర్యాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయని, 96 శాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషంగా ఉన్నప్పటికీ, నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మయ్య, ,మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బాగోని రమేష్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంఈఓ అరుంధతి, స్థానిక కౌన్సిలర్ రైసా వసూమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ వానా కాలం నుంచి
కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

ప్రస్తుత వానా కాలం నుంచి కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు . బుధవారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం చింతపల్లి బయన్న అధ్యక్షతననిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల ప్రకారం కౌలు రైతులకు ఈ వానా కాలం నుంచే కౌలు భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు వర్షాకాల సీజన్ మొదలైన సందర్భంగా విత్తనాలు ఎరువులు సబ్సిడీ మీద అందించాలని కోరారు. నకిలీ విత్తనాలను, పురుగుమందులను అరికట్టాలన్నారు. వ్యవసాయ అధికారులు భూ పరీక్షలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించి ఏ భూమిలో ఏ పంట వేసుకోవాలో రైతులకు చెప్పాలన్నారు .రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చెల్లించాలని, జిల్లాలో అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే విడుదల



చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ,మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ ,ఎస్.కె నన్నే సాబ్, ఆమనగంటి ఐలయ్య దండు రవి, సోమనబోయిన సైదులు, కట్ట రామచంద్రం ,బలవంత రెడ్డి, మంద గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన..
హామీలను అమలు చేయాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా ప్రతి వ్యవసాయ కూలి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పారని దానిని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయ పేదలంతా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామన్న హామీని వ్యవసాయ కార్మికుడు స్వాగతించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో వేసారి విసుగు చెందిన పేదలంతా కోటి ఆశలతో వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించి కాంగ్రెస్‌కు ఓట్లు వేసి పట్టం కట్టారని తెలిపారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ పేరుతో ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పారని, కానీ నేటికీ ఇళ్లస్థలాలు ఇవ్వకపోగా ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా ఉన్న గుడిసెలను కూల్చివేసి నిర్వాసితులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలిచ్చి అర్హులైన వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. 12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ, అధికారంలో ఉన్నప్పుడు కనీస జీవోను సవరించి గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ పేదలకు కూలి రేట్లు పెంచారని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 2014 నుండి నేటి వరకు కనీస వేతన జీవోను సవరించలేదని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం జీవోను సవరించి పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలి రేట్లు రోజు రూ.600 పెంచి అమలైటట్టు కృషి చేయాలని కోరారు. ఉపాధి పనిలో యంత్రాలను నిషేధించాలని ఉన్నా దానికి విరుద్ధంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 49 శాతానికి పెంచి కాంట్రాక్టర్లకు మోడీ ప్రభుత్వం డైవర్ట్ చేస్తుందని చెప్పారు. పని ప్రదేశంలో రెండు సార్లు ఫొటోలు తీయడం ఆన్లైన్లో అప్లోడ్ చేయడం బ్యాంక్ అకౌంట్ లలో వేతనాలు వేయడం, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డు అనుసంధానం చేయడం పేరు మీద కూలీల సంఖ్యను కుదించే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఈ నెల 16న నిర్వహించనున్న వ్యసాయ కార్మిక సంఘంర నియోజకవర్గ విస్తృత సమావేశంలో వ్యవసాయ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు జిల్లా కమిటీ సభ్యురాలు సుకన్య మాడుగుల పల్లి వేములపల్లి దామరచర్ల అడవిదేవుల పల్లి మిర్యాలగూడ మండల కార్యదర్శిలు బొంగరాల వెంకన్న, రెమిడాల బిక్షం, హనుమంతు, సర్వయ్య. కన్నె కంటి సీతారాములు, పూలమ్మ వెంకటా చారి పాల్గొన్నారు.

సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ -దేవరకొండ

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన అర్హులైన 57 మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ , డిండి మండలం శాంతి గూడెం గ్రామానికి చెందిన అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీ సందర్శించి, వచ్చే నెల 12 వరకు మధ్యంతరంగా ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.పేదల సొంత ఇంటి కళను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాని యాదవ్,



మారుపాకుల అరుణ సురేష్ గౌడు, తహసీల్దార్ సంతోష్ కిరణ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనిస్,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడులో పూర్తికాని మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మిషన్ భగీరథ నీటి పైప్ లైన్ కు సంబంధించి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నరసింహా అన్నారు. బుధవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం 5 ట్యాంకులకు వాటర్ పైపులైన్ వేశారని తెలిపారు. వాటి నుంచి ఇంటింటికి నీటి సరఫరా కోసం పైపులైన్ వేయాలి. కానీ ఇప్పటి వరకు 1శాతం పైపులైన్ వేశారని తెలిపారు. దీనికి సంబంధించి ఆర్ డబ్ల్యూఎస్ ఏఈకి ఫోన్ చేస్తే స్పందించడం లేదన్నారు.



గతంలో మండల సమావేశంలో అడిగినా ఇంత వరకు చర్యలు లేవన్నారు. 5 ట్యాంకులను ప్రస్తుతం వాడకపోవడం వల్ల అవి రిపేర్ అవుతున్నాయన్నారు. ఇదిలా ఉండగా బొంగోనిచెర్వు రోడ్డులో వైన్స్ దగ్గర ఓ ఇంటికి భగీరథ నీటి సప్లై కోసం ప్రత్యేకంగా పైప్ లైన్ వేశారన్నారు. ఉన్న లైన్ నుంచి కాకుండా ఆ ఇంటికి సపరేట్ గా పైపులైన్ వేయడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యల పై అధికారులు స్పందించకుంటే గ్రామంలో ఆందోళన చేస్తాహని హెచ్చరించారు .

సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించొద్దు

- ఆర్డీవో శ్రీనివాస్‌రావు


నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించవద్దని ఆర్డీవో శ్రీనివాస్‌రావు కోరారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమైనందున వివిధ రకాల కోర్సుల్లో జాయిన్ అయ్యే విద్యార్థులు పలురకాల సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం వద్దకు వస్తున్నారని ఈ క్రమంలో పలువురు దళారులను ఆశ్రయించి అధికంగా డబ్బులు చెల్లించి మోసపోతున్నారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రతి సర్టిఫికెట్‌కు చెల్లించే ధరల పట్టికను ఏర్పాటు చేశామని, మీసేవా కేంద్రాల్లో గాని ఎవరైనా దళారులుగాని నిర్ణీత ధరకు మించి డబ్బులు వసూలు చేసినట్లు తమకు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సర్టిఫికెట్ల కోసం నేరుగా తహసీల్దార్‌ను సంప్రదించాలని సూచించారు. గురువారం నుంచి 9గంటలకే తహసీల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్లు అందించేందుకు సేవలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో గత ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువులుఎండిపోయాయని ఇదే అదనుగా కొంతమంది చెరువు భూములను కబ్జా చేశారని,



కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నెలాఖరులోగా చెరువులన్నింటికి బౌండరీలు ఏర్పాటు చేస్తామన్నారు. వ్యవసాయ భూముల్లో అనుమతులు లేకుండా బోర్లు వేయవద్దని, అలా వేస్తే బోర్‌వెల్ మిషన్‌తోపాటు బోర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై, ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై కూడా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, డీఏవో జ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే



నవతెలంగాణ -నకిరేకల్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని మండల కామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 139 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను 136 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని విద్యా విధానాలను సమూలంగా మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. త్వరలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రైమరీ నుండి 5వ తరగతి వరకు పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎంపీపీబచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి మేకల నాగయ్య స్థానిక కౌన్సిలర్లు, ప్రజపతినిదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు ,దుస్తులు పంపిణీ

మండలంలోని నోముల గ్రామ మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ. వీరయ్య, ఉపాధ్యాయులు వి గోపయ్య, కే నవీన్ రెడ్డి, సిహెచ్. శ్రీనివాసులు, సిహెచ్. ఉదయశ్రీ, బాణాల రామిరెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా విజయకుమారి



నవతెలంగాణ- త్రిపురారం

మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా కున్ రెడ్డి విజయ కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రస్తుతం అనుముల మండలం ఎంపీడీఓగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీఓ రాజేందర్ కుమార్, మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది శివ, మణి, స్వప్న, మంజుల, అశోక్ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరు మహిళలు అరెస్టు

- రూ.6లక్షల విలువైన నగలు నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

దొంగతనం కేసులో ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారి నుంచి ఆరు లక్షల విలువైన బంగారు నగలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు .బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పట్టణ సమీపంలోని రవీంద్ర నగర్ కాలనీకి చెందిన కంచర్ల ఊర్మిల జగన్మోహన్ రెడ్డి దంపతులు నివాసం ఉంటున్నారు. ఇటీవల కాలంలో ఇంటికి కలర్స్ వేయించే పని నిర్వహించారు కాగా మే 30వ తారీఖున ఇంట్లో ఉన్న ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు 85 నగదు ఇంట్లో మాయమయ్యాయి. ఇంట్లో రంగులు వేయటం వల్ల డబ్బులు ఆభరణాలు ఎక్కడో ఉన్నాయని ఇంట్లో అంతా వెతికారు. ఎంత వెతికినా ఆభరణాలు, నగదు కనిపించకపోవడంతో ఈ నెల 5న మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ నగేష్ దర్యాప్తు చేసి, ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి" 15 రోజులుగా వారి ఇంట్లోకి రాకపోకలు చేసిన వారి వివరాలను సేకరించారు. ఈ క్రమంలో పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఇద్దరు మహిళలు ఈ నేరానికి పాల్పడినట్లుగా గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. పోలీసు విచారణలో ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు 85 వేల రూపాయల నగదు తామే దొంగిలిచ్చినట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి 8 తులాల బంగారు ఆభరణాలు 85 వేల నగదును స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు.

12.52 లక్షల విలువైన గుట్కాలు స్వాధీనం

గుట్కాలపై నిషేధంతో ఎస్పీ చందన దీప్తి ఆదేశాల మేరకు వన్ టౌన్ సిఐ సుధాకర్ ఎస్ఐ శేఖర్ల ఆధ్వర్యంలో గుట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు . పట్టణంలోని మెయిన్



బజార్లో ఉన్న గోపాలపు రాజు దుకాణంలో సీతారాంపురం కాలనీకి చెందిన ఆకుతోట నరసింహ దుకాణాలలో భారీగా గుట్కా నిల్వలు ఉన్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. రెండు గుట్కా వరాల వద్ద రూ.12 లక్షల 52 వేల విలువైన నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా నిషేధిత గుట్కాలు ఎక్కడ విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

అభివృద్ధి నిర్మాణ పనులకోసం పరిశీలన



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఒకటవ, రెండో వార్డులలో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకోసం మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు వీధులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు ఎల్సొజు నరేష్, గుగులోతు భాస్కర్, చిర్రబోయిన హనుమంతు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

నవతెలంగాణ-పెన్ పహాడ్



అతివేగంగా వచ్చిన ఓ ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందిన దుర్ఘటన మండలంలోని దోసపహాడ్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దోసపహాడ్ గ్రామంలోని జంగాల కాలనీకి చెందిన పర్వతం సైదులు కోటమ్మ దంపతుల కుమారుడు విక్రమ్(6) చిన్న సైకిల్‌పై తండ్రి వద్దకు వెళుతుండగా గ్రామంలోని మసీదు సమీపంలో ట్రాక్టర్ వేగంగా వచ్చి బాలున్ని ఢీకొని ట్రాక్టరు ముందు టైరు బాలుడు మీది నుంచి వెళ్లడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటి వరకు తమతో సంతోషంగా గడిపిన కుమారుడు ఒక్కసారిగా ట్రాక్టర్ కిందపడి చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోదించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇట్టి విషయమై ఏఎస్ఐ వెంకటరత్నంను వివరణ కోరగా తమకు ఎటువంటి కంప్లైంట్ అందలేదని తెలిపారు.

మున్సిపాలిటీల్లో అవుట్‌సోర్సింగ్ నియామకాలకు బ్రేక్

- జీవో జారీ చేసిన ప్రభుత్వం
- వేతనాలు, పోస్టులు పున:పరిశీలన చేయాలి: కార్మిక సంఘాల నేతలు



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాలలో ఇక నుండి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన ఎవరినీ నూతనంగా నియమించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 31మార్చి 2024 వరకు రాష్ట్రంలోని 141 మున్సిపాల్టీలలో, సీడియంఏ కార్యాలయల్లో పనిచేస్తున్న 30,955 పోస్టులకు మాత్రం ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందుకుగాను వేతన స్థిరీకరణ చేస్తూ 06 మే 2024న జీవో నెంబర్.970 ఉత్తర్వులను జారీ చేసింది. ఈ జీఓలో పొందు పర్చిన పోస్టుల ప్రకారం పీఎచ్, నాన్ పీఎచ్, సిస్టమ్ మేనేజర్, సిస్టమ్ అసిస్టెంట్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ల వరకు పోస్టులు అలాట్ చేస్తూ జీవో జారీ చేశారు. గతంలో మున్సిపాల్టీలలో ప్రభుత్వ అనుమతి లేకుండా నేరుగా కౌన్సిల్ తీర్మాణములు, జిల్లా కలెక్టర్‌ల అనుమతితో పాటు పాలకవర్గం, అధికార రాజకీయ నాయకుల సిఫార్సుల మేరకు చాలా మున్సిపాల్టీలలో నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని నియమించుకున్నారు. దీంతో అనుభవం లేని వారు కూడా ఉద్యోగాలలో చేరి తూతూ మంత్రంగా పనులు చేస్తూ నెలనెలా వేలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ మున్సిపాలిటీలలో రాజకీయ ఒత్తిళ్లతో అధికారులను ఇబ్బంది పెట్టుతున్న విషయం బహిరంగ రహస్యమే. ఈ క్రమంలో వీటి నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ నూతన జీవోతో ఇప్పటి నుంచి ప్రభుత్వ అనుమతి లేనిదే ఎవరిని కూడా ఉద్యోగాల్లో నియమించడం, జీతాలు పెంచడం చేయకూడదని నిబంధనలు విధించింది. జీవో రాకతో నూతన నియామకాలకు బ్రేక్ పడ్డట్లు అయింది.

జీవోలో పొందుపర్చిన ప్రకారం సిస్టం మేనేజర్‌కు రూ.36,140 వేతనం ఇవ్వాలని, అదేవిధంగా సిస్టం అసిస్టెంట్‌కు రూ.22,750, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్‌కు రూ.35,000, పారిశుధ్య సిబ్బందికి (పీఎచ్) రూ.16,600, నాన్ పీఎచ్ సిబ్బందికి రూ.16,600లుగా జీతం కేటాయించడం జరిగింది. మున్సిపాల్టీలలో నిధుల లభ్యతను బట్టి జీతాలు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఒకవేళ ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని జీవోలో సూచించారు. ఇదే కాకుండా అనారోగ్య కారణాలు చెప్పి ఉద్యోగాలు అమ్ముకోవడం, ఒకరి ప్లేస్‌లో ఇంకొకరిని పెట్టడం లాంటివి అనుమతి లేనిదే నియమించ రాదని జీవోలో పేర్కొన్నారు.

సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాల్టీలలో ప్రస్తుత పోస్టులు 939

సూర్యాపేటలో.. సిస్టమ్ మేనేజర్ 1, సిస్టమ్ అసిస్టెంట్ 1, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ 1, పీఎచ్ వర్కర్స్ 424, నాన్ పీఎచ్ వర్కర్స్ 152 మంది ఉన్నారు. హుజూర్‌నగర్‌లో.. పర్యావరణ ఇంజనీర్ 1, పీఎచ్ కార్మికులు 37, నాన్ పీఎచ్ కార్మికులు 30 మంది ఉన్నారు. కోదాడలో.. పర్యావరణ ఇంజనీర్ 1, పీఎచ్ కార్మికులు 141, నాన్ పీఎచ్ కార్మికులు 43 మంది ఉన్నారు. నేరేడుచర్లలో.. పర్యావరణ ఇంజనీర్ 1, పీఎచ్ కార్మికులు 31, నాన్ పీఎచ్ కార్మికులు ఐదుగురు ఉన్నారు. తిరుమలగిరిలో.. పర్యావరణ ఇంజనీర్ 1, పీఎచ్ కార్మికులు 15, నాన్ పీఎచ్ కార్మికులు 49 మంది ఉన్నారు.



జిల్లాలో ఉన్న 939 పోస్టులకు మినహాయించి కొత్తగా ఎవరినీ నియామకం చేసుకోవడానికి వీలులేదని తెలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులో పేర్కొన్న జీవోల ఆధారంగానే వేతనాలు నిధుల లభ్యత (మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి)ని బట్టి చెల్లించాల్సి ఉంటుంది.

డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర పోస్టులలో గల సిబ్బందికి అన్యాయం: కార్మిక నేతలు

ప్రభుత్వం జారీ చేసిన జీవో 970లో పొందుపర్చిన పోస్టులలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు, టెక్నికల్, నాన్ టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ సిబ్బందిని కూడా నాన్ పీఎచ్ సిబ్బంది కింద చూపెట్టి వారికి వేతనం తగ్గిస్తూ రూ.16,600 లుగా నిర్ణయించడం వల్ల సిబ్బంది తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నదని కార్మిక సంఘాల నేతలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో జీవోపై పునపరిశీలన చేసి ప్రస్తుతం మున్సిపాల్టీలలో పని చేస్తున్న వారికి పనికి తగ్గ విధంగా పోస్టులు అలాట్ చేసి దానికి అనుగుణంగా జీతాలు ఇవ్వాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారులు జీఓపై పునపరిశీలన చేయాలని కార్మిక సంఘాల నేతలు కోరుతున్నారు.



15 నుంచి సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

జూన్ 15, 16వ తేదీలలో పట్టణంలోని వర్తక సంఘం భవన్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ముత్యాలు అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ, మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ క్లాసులకు ఎంపిక చేయబడిన 500 మంది పార్టీ సభ్యులు హాజరవుతున్నారని వారన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికై పోరాటాలు చేసేందుకు ఈ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శిక్షణా తరగతులకు మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, హాజరవుతారని తెలిపారు. అలాగే పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు హాజరుకావాలని వారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, జె నరసింహారావు, మండల కార్యదర్శులు రాపోలు సూర్యనారాయణ, అల్సగాని బ్రహ్మయ్య, నాగటి రాములు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, షేక్ రహీం పాల్గొన్నారు.

వీరయ్య మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన పోకబత్తిని వీరయ్య(59) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి మండల కమిటీ సభ్యులు తొండల నారాయణ అన్నారు. బుధవారం వీరయ్య మృతదేహంపై ఎర్ర జెండాను కప్పి నివాళులు అర్పించారు. అనంతరం దండ వెంకటరెడ్డి మాట్లాడుతూ వీరయ్య చిన్న వయసులో పట్టిన ఎర్ర జెండాను విడవకుండా కడవరకు నీతి నిజాయితీగా పార్టీలో పనిచేశారని అన్నారు. 1991 ఏపూరు గ్రామంలో నూకల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో సిఐ లక్ష్మారెడ్డి అరాచకానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం జరిగింది. ఆ పోరాటంలో సిఐ లక్ష్మారెడ్డి జరిపిన కాల్పుల్లో ఆయన తండ్రి వెంకట రాములు సోదరుడు భద్రయ్యకి శరీరంలో బుల్లెట్‌లు దిగినవి. ఏపూర్ గ్రామం నుండి 80 మంది జైలుకి వెళితే అందులో ఓకే ఇంట్లో ముగ్గురు పాల్గొని మూడు నెలలపాటు జైలు జీవితం గడిపారన్నారు. ఎన్ని నిర్బంధాలు వచ్చిన పార్టీని వీడలేదని, గ్రామస్థాయిలో సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి ఆయన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు నూకలగిరి ప్రసాద్ రెడ్డి, సానబోయిన ఉపేందర్, లింగయ్య, నాగరాజు, జానీ మియా, సతీష్, ఉపేందర్, వెంకటయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



రైతు వేదికల్లో అవగాహన కల్పించాలి

- కలెక్టర్ హనుమంతు కే జండగే

నవతెలంగాణ -భువనగిరి కలెక్టరేట్

నూతన టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే కోరారు. బుధవారం నాడు వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణాధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు సమావేశము ముత్తిరెడ్డి గూడెం రైతు వేదికలో ఏర్పాటు చేయగా ఆయన హాజరై, మాట్లాడారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు మండల వ్యవసాయ అధికారులకు వానకాలము పంటలకు సంబంధించి చాలా సూచనలు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారులు క్రాప్ బుకింగ్ పంట వివరాల నమోదు చాలా జాగ్రత్తగా పంటల వారీగా వెరైటీలవారీగా ప్రతి రైతుది సబ్ సర్వే నంబర్ వారిగాఎంటర్ చేయాలని క్రాప్ బుకింగ్ పోర్టల్ లో ఎంటర్ చేయాలని తెలియజేసినారు. రైతు వేదిక లలో ప్రతి మంగళవారం శుక్రవారం ఏర్పాటుచేసే సమావేశంలో,వ్యవసాయంలో నూతన టెక్నాలజీకి సంబంధించి నూతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు బీమాకు సంబంధించి రైతు ఏదైనా కారణం చేత మరణించినట్లయితే వారి డెత్ సర్టిఫికెట్ మిగతా డాక్యుమెంట్స్ పది రోజుల్లో లోపల పోర్టల్ లో అప్లోడ్ చేసి నామినీకి బీమా సొమ్ము అందేటట్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ ,భువనగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు దేవ్ సింగ్, ఆలేర్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వరరావు ,యాదగిరిగుట్ట సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మావతి పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

- జెడ్పీ చైర్ పర్సన్ దీపిక యుగంధర్ రావు

నవతెలంగాణ-తుంగతుర్తి

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు గుర్తించి పరిష్కరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శానిటేషన్ చేయాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షణ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. గొట్టిపర్తి, వెంపటి, రావులపల్లి గ్రామాల్లో నెలకొన్న కరెంటు సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. సర్వసభ్య సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో శేషు కుమార్, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



కిట్స్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థినుల వీడ్కోలు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినిలు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకుని అందుకు అనుకూలంగా నిరంతరం సాధన చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్లు ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ విద్యార్థినిలు చిరకాలం స్నేహపూర్వకంగా ఉంటూ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నాగార్జునరావు, కళాశాల ఏవో కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు ఎజాజ్, రామకృష్ణ నాగన్న ప్రత్యూష, శివప్రసాద్ పాల్గొన్నారు.

'మున్నూరుకాపుల గెలుపునకు కృషి చేయాలి'

నవతెలంగాణ-హుజూర్ గర్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య అన్నారు. మున్నూరు కాపు చైతన్య యాత్రలో భాగంగా బుధవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం నాయకులు దూళిపాల ధనుంజయ నాయుడు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ధూళిపాల శ్రీనివాస్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా నాగేశ్వరరావు నాయకులు రాయల వెంకటేశ్వర్లు శాసన నాగ సైదులు రామిశెట్టి రాము కంబాల శ్రీనివాస్ గొట్టు బాబు మోహన్ రావు రామిశెట్టి శ్రీను నాగరాజు మేకల వెంకటేశ్వర్లు కాలువ వెంకటేశ్వర్లు రాజశేఖర్ బాలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజే యూనీఫాంల పంపిణీ అభినందనీయం

- ఏకరూప దుస్తుల పంపిణీ చేసిన కలెక్టర్ వెంకట్రావ్
- జిల్లాలోని పలు స్కూళ్లలో ఉచిత యూనిఫాంలు, పుస్తకాలు పంపిణీ


మునగాలలో..

నవతెలంగాణ-మునగాల

పాఠశాలలు ప్రారంభమైన మొదటిరోజే విద్యార్థులకు యూనీఫాంలు, పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేసి మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని పేర్కొన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చుపాలన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నదని, అమ్మ ఆదర్శ పాఠశాల భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 536 పాఠశాల గాను 300 పాఠశాలలో పనులు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికలకోడ్ ఉన్నందున ఇంకా 236 పాఠశాలలో పనులు పూర్తి కాలేదని వారంలోగా పనులు పూర్తి అవుతాయని తెలిపారు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో 53,458 జతల ఏకరూప దుస్తులు తయారు చేయడం జరిగిందని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో దుస్తుల కటింగ్ మిషన్లు కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శిరీష, ఎంఈఓ సలీం పాషా,పాఠశాల ప్రధానోపాధ్యా యులు సీతారామరాజు,మోడల్ స్కూ ల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి,ఎంపిపి ఎ లకా బిందు,ఎంపిటిసిలు వుప్పుల రజి త,కాసర్ల కల్పన పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల పరిధిలోని అన్నారం పాఠశాలను అన్ని వసతులతో అందమైన పాఠశాలగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మేరకు ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు చక్కటి బోధన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో శేషు కుమార్, ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య, ఉపాధ్యాయ బృందం బింగి లక్ష్మయ్య, దేవేందర్, నరేందర్, రియాజ్, సోమయ్య, రమేష్ అంగన్వాడీ టీచర్లు మాధవి, మంగమ్మ, భాగ్యమ్మ, కళమ్మ, ఉమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, ప్రవీణ్ రెడ్డి, పొన్నాల సృజన్, వెలిశాల గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, కారోబార్ అనిల్ పాల్గొన్నారు.

అలాగే.. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, తహసిల్దార్ రమణారెడ్డి,ఎంపీడీవో శేషు కుమార్,ఎం పి ఓ భీమ్ సింగ్ నాయక్,మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,ఏపీఎం నరసయ్య ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ నుండి వచ్చిన యూనిఫాం పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, తహశీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, పాఠశాల చైర్మెన్ రంజాన్ బి, పిఏసిఎస్ చైర్మెన్ అలస కాని జనార్ధన్, ఎంపీటీసీలు బెల్లంకొండ


తుంగతుర్తిలో..

రమణ నాగయ్య, వడ్డేపల్లి కళ్యాణి కోటేష్, మాజీ సర్పంచ్ కోడారు వెంకటేశ్వర్లు, ఏపిఎం దుర్గాప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, మునిసిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీడీఓ పాండు రంగన్న, హైస్కూల్ ఇంచార్జి హెచ్ ఎమ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.


పెన్‌పహాడ్‌లో..

చివ్వెంల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కళారాణి, సాయిరెడ్డి, ఏపీఎం రాంబాబు, ఉపాధ్యాయులు యామా రమేష్, కృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ నేరేడుచర్ల పాఠశాలలో మండల విద్యాధికారి పానుగోతు చత్రూ నాయక్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి రాపోలు నరసయ్య చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు మరియు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురగి సైదులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీ ఓ విజయ కుమారి, ఎంఎన్ఓ పి సత్యనారాయణ రెడ్డి, స్థానిక ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు ఏపిఎం నాగేందర్ పాఠశాల ఉపాధ్యాయులు వి రమేష్ ,శ్రీధర్, కే మాధవి, అనసూర్య, విద్యార్థిని విద్యార్థు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ఆర్డిఓ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఎంఈఓ సైదా నాయక్ మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి అధ్యాపకులు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

పెన్‌పహాడ్: ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. పాఠశాలల పునఃప్రారంభ సందర్భంగా మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఒక జత యూనిఫాం దుస్తులు అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిఎం సివిల్ సప్లై రాములు, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపీఓ నరేష్, ఏపిఎం అజయ్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంఘ బంధాల వివోఏలు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో ఎంపీ పీఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, పెన్నులు పంపిణీ చేసినట్టు తాసీల్దార్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె వెంకటరెడ్డి, ఎంపీడీఓ పవన్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చెర్మన్ మామిడి లక్ష్మికమిటి సభ్యులు, చింతలపాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ రావు, దొండపాడు ఎంపి పిఎస్ ప్రదానోపాధ్యాయుడు సైదులు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్ వాడి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనరసయ్య యాదవ్, ఎంపీడీఓ సందీప్, ఎంఈఓ బాలునాయక్, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, డి ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు చిగుర్ల నరసయ్య యాకలక్ష్మి విద్యా కమిటీ చైర్మెన్ మేకల సునీత రాంబాబు మహిళా సంఘాల ప్రతినిధి కృష్ణవేణి ఉపాధ్యాయులు వైవి రావు డి బాలాజీ కె రేణుక పాల్గొన్నారు


మోతెలో..

మోతె: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం మండల పరిధిలోని నామవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు మండల స్పెషల్ అధికారి సీతారాములు తహశీల్దార్ సంగమిత్ర, ఎంపీడీవో హరిసింగ్ నాయక్ స్థానిక ఎంపిటిసి ప్రధానోపాధ్యాయులు బిఎల్ఎన్ చారి ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

బన్వర్ జితేంద్రసింగ్‌ను కలిసిన భువనగిరి ఎంపీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ,సీడబ్ల్యూసీ సభ్యులు భన్వర్ జితేంద్రసింగ్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని, ఉత్తరాఖండ్ రాష్ట్రం ముస్సోరిలో హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి



పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనిరుద్‌సింగ్‌లను బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు .జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం సందర్శించారు.అక్కడి ప్రజలు డ్రయినేజీసమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారంతో నిలిచిపోయిన నీటికాలువలను పరిశీలించారు.కాలువ నీరు బయటకు వెళ్ళేందుకు వెంటనే చర్యలు తీసుకొని డబుల్ బెడ్రూం వద్ద నివసిస్తున్న ప్రజల సమస్యను పరిష్కరించాలని అక్కడి మున్సిపల్ కమిషనర్ లక్ష్మి, తహ సీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.



మండలకేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రం ఏర్పాటు చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ



మండలం 37 గ్రామపంచాయతీలతో జిల్లాలోని అతిపెద్ద మండలంగా ఉండడంతోపాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని మండలకేంద్రంలో ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్‌చేశారు. బుధవారం ఈవిషయమై ఆయన ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్‌రిపేర్ కేంద్రం మండల కేంద్రంలో అందుబాటులో లేక భువనగిరి జిల్లాకేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీంతో రూ.వేలభారం రైతులపై పడుతుందన్నారు.పార్టీ ఆధ్వర్యంలో ఈవిషయమై అనేకసార్లు ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే స్పందించి వలిగొండ మండల కేంద్రంలో గల సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్‌కేంద్రానికి ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగాపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీలు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.సన్న,దొడ్డు రకం వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరిబాలరాజు, జిల్లా కమిటీసభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి రాజు మాట్లాడారు.మండలపరిధిలోని అనేక గ్రామాలకు లింక్ రోడ్లుగా ఉన్న గ్రామీణ రోడ్లు ధ్వంసమై ప్రజలను ప్రయాణికులను,రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు వెంటనే సుంకిశాల నుండి వెల్వర్తి వరకు, వెలువర్తి నుండి ఆరూరు వరకు, కెర్చిపల్లి నుండి పులిగిల్ల వరకు,గోకారం నుండి నెలపట్ల వరకు,అరూర్ నుండి తుర్కపల్లి వరకు, బీటి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు అదే విధంగా ధర్మారెడ్డి పల్లి కాలువ వెంట ఉన్న కల్వర్టులను,తూములు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు నూతన కల్వర్టులు,తూములను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలంరెడ్డి,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,కందడి సత్తిరెడ్డి,మొగిలిపాకగోపాల్, వాకిటి వెంకట్‌రెడ్డి,కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య, కవిడే సురేష్,దుబ్బ లింగం,భీమనబోయిన జంగయ్య,చీర్క మల్లారెడ్డి,దయ్యాల సత్యరాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

• జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం



ఈనెల 15,16వ తేదీలలో భువనగిరిలోని వైఎస్‌ఆర్ ఫంక్షన్‌హాలులో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు.బుధవారం మండలకేంద్రంలో పార్టీ జిల్లా తరగతుల ప్రచారపత్రాన్ని మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెట్రేగిపోతుందని,ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు.ఈ తరుణంలో దేశంలో,రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయపరిణామాలపై పార్టీ కార్యకర్తలు నిర్వహించాల్సిన పోరాటాలు, ఇతర అంశాలపై శిక్షణా తరగతుల్లో నాయకులు బోధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వేములభిక్షం,నాయకులు రచ్చ గోవర్ధన్,మండల కమిటీ సభ్యులు మల్లెల శ్రీశైలం, రాచమల్ల సత్తయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘననివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు 4వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం నియోజకవర్గ కేంద్రం, ఆలేరు పట్టణంలోని రైల్వేగేట్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.స్వీట్లు పంపిణీ చేశారు.బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజక కో ఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య, మండలఅధ్యక్షుడు మల్‌రెడ్డి సాంబిరెడ్డి, సీనియర్ నాయకులు అనంతరెడ్డి, టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్,జిల్లా నాయకులు రాచర్ల నర్సింహులు,వడ్డేమాన్ వెంకటేశ్,వాసాల భిక్షపతి, కొంతం సిద్దార్థ, కుడికాలరాజీవ్, శీలం శ్రీనివాస్ రెడ్డి, మచ్చ నర్సింహగౌడ్, చిత్తర్ల శ్రీనివాస్‌గౌడ్, ముక్కర్ల శ్రీశైలంయాదవ్, కళ్లెం బాబురావుగౌడ్,సజ్జ శేషగిరిరావు,గుండా భాస్కర్, పొలాసు వెంకన్న,బొట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



హజ్ కమిటీ సభ్యులు షర్ఫోద్దీన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గుండాల మండలానికి చెందిన మహమ్మద్ షర్ఫోద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నియామకమైన సందర్భాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో బుధవారం మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ అఫిషియల్‌సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ షానూర్‌బాబా శాలువాతో సన్మానించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపల్ కార్మికుడు సాయివినయ్‌కి ఇటీవల కరీంనగర్ జిల్లా జమ్మికుంట వద్ద జరిగిన రైలు ప్రమాదంలో కాలుకు గాయాలవ్వడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మాజీ ప్రజాప్రతినిధుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకారంమోహన్‌రావు పరామర్శించారు. ప్రగాఢసానుభూతి తెలిపారు.కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఆయన వెంట దూడమధు ఉన్నారు.

బాలికలవసతిగృహంలో ప్రవేశాలకోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ(ఎస్‌సీ) బాలికల వసతిగృహంలో ఉచిత ప్రవేశాల కోసం ఈనెల 12 నుండి 30 వరకు బాలికలు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ బాలికల వసతి గృహంసంక్షేమ అధికారినిధీరావత్ డీ.రాజాలుబాయి కోరారు.బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను మూడ వ తరగతి నుండి పదో తరగతివరకు చదువుతున్న నిరుపేద బాలికలకు వసతి గృహంలో ప్రవేశంకోసం ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కులధ్రువీకరణ పత్రం, ఆదాయం ధ్రువీకరణపత్రం, చదువుతున్న తరగతి ధ్రువీకరణ పత్రము(Bonafide certificate)రెండు పాస్ ఫొటోలను దరఖాస్తు ఫారానికి జతపరిచి తీసుకొని నేరుగా వసతి గృహంలో ప్రవేశం పొందాలన్నారు.ఏమైనా సందేహాలు ఉంటే 9494444293, 9063496491లకు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

ఉపాధిపనులను పరిశీలించిన ఏపీఓ

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



హరితహారం కార్యక్రమంలో మొక్కలు (చెట్లు) నాటే అందుకోసం మండల కేంద్రంలోని జర్నలిస్ట్‌కాలనీలో ఉపాధి హామీ చట్టం ద్వారా గుంతలు తీసే పనులను బుధవారం ఏపీఓ రమేశ్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ అధికారులు ఎన్.యాదిరెడ్డి, వెల్మకన్య సత్యనారాయణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

14 వరకు ఐటీఐ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వ, ప్రయివేట్,ఐటీఐలలో మొదటి విడత అడ్మిషన్ల గడువు పొడిగించినట్లు భువనగిరి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ సుజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థి, విద్యార్థినులకు 2024-25/26 సం.నకు మొదటి విడత ఐటీఐ అడ్మిషన్లకు గడువు 14-06-2024 వరకు పొడిగించామన్నారు.అర్హులంతా ఆన్‌లైన్‌లో https:-//iti.telangana.gov.iný లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రజాసమస్యలు పట్టని రెవెన్యూఅధికారులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రజల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరద సభ్యులు దాసరి పాండు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయాన్ని సమస్యలపై పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగులు సరిపడక ప్రయివేటు ఉద్యోగస్తులతో పని చేయించుకుంటూ రోజుల తరబడిగా రైతుల సమస్యలు ప్రజల సమస్యలు పెండింగ్‌లో పెడుతున్నారన్నారు.ధరణిలో రైతులు పహణీ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా సమాచారం ఇవ్వడం లేదని విమర్శించారు.పైగా అధికారులు కూడా సమయానికి ఆఫీసుకు రాకపోగా ప్రజలు ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకల్‌శ్రీశైలం, కమిటీ సభ్యులు బ్రహ్మచారి,లక్ష్మయ్య, కిష్టయ్య, ఎల్లయ్య ముక్కర్ల పున్నమ్మ,దేశెట్టి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన డీఈఓ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ విద్యార్థిని చుక్క ప్రణతిని, తల్లిదండ్రులు ఎస్.నరసింగరావు, లక్ష్మిలను మండల కేంద్రంలో వారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద డీఈఓ నారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, రాష్ట్ర నాయకులు మంద సోమరాజు, రామ్మూర్తి, ఖాజాఅలీ, లక్ష్మీ,బాలమణి ,సునీత, మమత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని, ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడులు పునర్ ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చి దిద్దుతానన్నారు. పాఠశాల ముందు సీసీరోడ్డు నిర్మాణపనులు చేపడతామన్నారు. విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల తరపున ఎమ్మెల్యే ఐలయ్యకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,కలెక్టర్ హనుమంతు కె.జెండగే చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. పాఠ్యపుస్తకాలు అందజేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే విద్యార్థులచే



ఆలేరులో..



యాదగిరిగుట్టలో..

అక్షరాభ్యాసం చేయించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ బీకూనాయక్, మున్సిపల చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మెన్ మాధవి వెంకటేష్ , జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, ఎంపీపీ గంధమల్ల అశోక్ ,గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,శారాజుపేట ఎంపీటీసీ బత్తుల నరేందర్‌రెడ్డి,ఎంఈఓ జంగిటి కృష్ణ, ఎంఎస్ఓ లక్ష్మి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, సాగర్‌రెడ్డి, సరోజ, శ్రీలత, మమత , ఎం ఐ.ఎస్ చైతన్య, ఎల్‌డీఏ రాధిక,సీఆర్పీలు తిరుపతి, శ్రీనివాస్, పరశురామ్, బాబా, కాంగ్రెస్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి,మండల, పట్టణ అధ్యక్షులు కె వెంకటేశ్వరరాజు , ఎం ఎ ఎజాజు, మాజీ సర్పంచులు ఆకారం మోహన్రావు, సందుల సురేష్, కట్ట సమరసింహారెడ్డి, బీజన భాస్కర్,తుంగకుమార్, దుసరి మురళీధర్, దశరథ,కిష్టయ్య, లోకేష్, సంపత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్‌చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాగాయత్‌లో విద్యార్థులకు ప్రభుత్వంచే సరఫరా చేయబడిన ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులను పంపిణీ చేశామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అక్షరాస్యతను పెంచేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయదశరథ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్ సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నెంబర్-2 గాంధీనగర్‌లో పాఠశాలల పునర్‌ప్రారంభం సందర్భంగా విద్యార్థులను ఆహ్వానించి స్వాగతం పలికామని కౌన్సిలర్లు వడిచెర్ల లక్ష్మి కృష్ణయాదవ్, పంగరెక్కల స్వామి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మనబడికి ఎంపిక అయిందన్నారు. ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీచ్‌మల్ల పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, మాజీ ఎంఈఓ రఘువర్ధన్, సీఆర్‌పీఎఫ్ అధ్యక్షులు వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పాశం కృష్ణమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : ప్రభుత్వ పాఠశాల విద్య అన్ని విద్యాసంస్థల విద్య కంటే ఉత్తమమైన విద్య అందిస్తాయని ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఆదర్శ పాఠశాల కార్యక్రమం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కమలాకర్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య విద్యార్థులకు నూతన పుస్తకాలు, బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : అనాజిపురం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆహ్వానం మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాలసంఘం మాజీ చైర్మెన్ ఎదునూరి మల్లేశం,పాఠశాల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,సుశీల, రాజశేఖర్,కృష్ణమూర్తి,పిట్టల శ్రీశైలం,బొల్లెపల్లిఅశోక్,అనిత కృష్ణవేణి,సంఘ బంధం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: విద్యతోనే భావి జీవితంలో వెలుగులు నిండుతాయని ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య అన్నారు. రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరంలో బుధవారం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు.అనంతరం ఎంపీపీని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్‌అధికారిఅంజిరెడ్డి, పంచాయతీసెక్రెటరీ ఎస్‌కె.రసూల్,పాఠశాలహెచ్ఎం నిర్మలమేరీ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మండలం పంతంగి మండల పరషత్ ప్రాథమిక పాఠశాలలో ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.పంతంగి ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ విద్యార్థులకు యూని ఫాంమ్స్,బుక్స్ పంపిణీ



రామన్నపేటలో...

చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు సంధ్యరాణి,జానకి,గీత,రాణి,స్వప్న,దీపిక, అంగన్‌వాడీ టీచర్స్ శోభ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలం బస్వాపురం గ్రామం లో ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల లో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీడీవో శ్రీనివాసు, ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ, ఎస్ఎంసీ కమిటీ చైర్మెన్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

సిరిపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వర్ణోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో 1974లో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అలుమ్నస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలను ఈనెల 16న ఘనంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.సంజీవరెడ్డి తెలిపారు. ఈనెల 16 న స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. 16 ఉదయం 8గంటలకు పుర వీధులలో మారథాన్ రన్‌తో ఉన్నత పాఠశాలకు వెళ్లడంతో కార్యక్రమం మొదలవుతుందని ఉ.గం. 10.15లకు పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్యచే పైలాన్ ఆవిష్కరణ,10.30లకు మన గ్రామం, మనబడిపై రాసి పాడిన గీతాలు విడుదల చేయనున్నామని తెలిపారు. ఈ 50 సంవత్సరాల సంబంధించిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థులందరూ సకాలంలో ఆదరి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఆయన వెంట పున్న రమణ విశ్వమ్, బిట్ల సుధాకర్ రెడ్డి,యేళ్ళ సంజీవరెడ్డి,గంజి శ్రావణ్‌కుమార్ ఉన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో బుధవారం జక్కుల శ్యాంసన్ అనారోగ్యంతో మృతి చెందగా గుండ్లగూడ మాజీ సర్పంచ్ ఎస్‌రెడ్డి మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పూలమాలలేసి నివాళులర్పించారు.తక్షణ సహాయంగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్, పాల సంఘం చైర్మెన్ మైదం రంగయ్యవార్డు సభ్యులు పాల్గొన్నారు.

బలరాం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వ్యక్తిగత సహాయకులు కంచర్ల బలరాం జన్మదినం పురస్కరించుకొని ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సురేష్ పాల్గొన్నారు.



టీడీపీ నాయకుల సంబురాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలుగుదేశంజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నాల్గోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు.ఉమ్మడి ఏపీ మాజీ హోంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, జిల్లా నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, తొర్పునూరి శ్రీనివాస్‌గౌడ్, సుంకరి జంగయ్యగౌడ్, కళ్లెం సత్తయ్య కాటేపల్లి శేఖర్‌గౌడ్, సిలివేరు రాజు, చెరుకు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ, మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. ఇండ్ల స్థలాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని, లక్షలాది రూపాయలు వేతనంగా తీసుకుంటూ విధులలో నిర్లక్ష్యం వాయిస్తున్నారని నినాదాలు చేశారు.కోర్టుకు కౌంటర్ ఫైల్ సమర్పించని తహసీల్దార్‌తో పాటు, బాధ్యులైన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి కుర్షిత్‌పాషా, మొరిగాడి మహేష్, శనివారం శ్రీనివాస్, చింతగింది వెంకటేష్, సిరిగిరిస్వామి, కులసిద్ధులు,దూడల సాగర్, కొరుటూరు ఉపేందర్,పోతుగంటి సంపత్,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీకులగణన చేపట్టాలి'

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో బీసీల సమగ్ర కులగణనను వేగవంతంగా చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం పారుపల్లి గ్రామంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కులగనను చేపడుతామని అసెంబ్లీ తీర్మానం చేయడం జరిగిందని అందుకోసం ప్రభుత్వం రూ.150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లబ్దిదారులకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో బుధవారం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ సత్యఅంజనేయప్రసాద్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ఎంపీటీసీ బత్తుల నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొమ్మిడి నర్సింహారెడ్డిని పరామర్శించిన సునీత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ శాసనసభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డి హైదారాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో ఆనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

లాటరీ పద్ధతిన విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికి గిరిజన బాల బాలికలకు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశానికి గాను మొత్తం 10 సీట్లకు 27 దరఖాస్తులు బుధవారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్స్‌హాలులో కలెక్టర్ హనుమంత్ కే.జెండగే లాటరీ పద్ధతి ద్వారా పది మంది బాల బాలికలను ఎంపిక చేశారు. అనంతరం యాదగిరిగుట్టలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో ప్రవేశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్ పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న హమాలీలను ఉద్యోగులుగా గుర్తించాలి
- హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములులి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నల్లగొండ పట్టణంలోని టీజి బీసీఎల్, ఎఫ్‌సీఐ, ఎలక్ట్రిసిటీ స్టోర్ హమాలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా, పెన్షన్ తదితర సౌకర్యాలతో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదాముల దగ్గర మంచినీళ్లు, భోజనశాల, సైకిల్ స్టాండు, విశ్రాంతి గదులు నిర్మించాలని, ప్రభుత్వ సంస్థల లో ఎగుమతి దిగుమతి పనులు చేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐఎల్‌ఓ తీర్మానం ప్రకారం 40 కేజీల బస్తాలను అన్ని ప్రాంతాల్లో కచ్చితంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, టిజి బిసిఎల్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సల్లా యాదయ్య కార్యదర్శి లొడంగి ఉపేందర్, ఎఫ్‌సీఐ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, కార్యదర్శి శంకర్, యాదగిరి రెడ్డి, వంగూరు అశోక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పదో తరగతి ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థులు, జూనియర్ కళాశాలలోని విద్యార్థులు కె.మైథిలి, పి.స్పందనలను కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డీఈఓలు అభినందించారు. ప్రిన్సిపాల్ సరోజనమ్మను సన్మానించారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా బ్రహ్మం



నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా తిరుమలగిరి పట్టణానికి చెందిన వంగరి బ్రహ్మం నియమితులైనట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. బుధవారం జరిగిన బీసీ సంఘం సమావేశంలో అతనికి నియామక పత్రాన్ని అందచేసి మాట్లాడారు. అనంతరంవంగరి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా తనను నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసాని శ్యామ్, శీల ఉపేందర్, ముద్దంగుల యాదగిరి, వంగరి సోమకృష్ణ, మద్దూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే మందుల సామేల్



నవతెలంగాణ -శాలిగౌరారం

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు, బుధవారం మండలంలోని పెర్క కొండరాం లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న విద్య విధానాలను సమూలంగా మార్పులు చేయనున్నట్టు తెలిపారు. అనంతరం పదోతరగతిలో 10జీపీఏ సాధించిన సాయిగణేష్,ప్రవిశికలను" వారి తల్లిదండ్రులను,ప్రధానోపాధ్యాయులకు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ ఎర్ర రణిల యాదగిరి, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, ఎంపీడీవో లక్ష్మయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కేతెపల్లి : ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల యం.పి.పి పెరుమళ్ల శేఖర్, తాసిల్దార్ ఇన్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీటీ సభ్యులు బొజ్జ సుందర్ మండల ప్రజాప్రతినిదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత



నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం నియోజకవర్గం లోని మండలాల్లో , గ్రామాలలో నెలకొన్న నీటి సమస్యల పై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో స్థానిక ఐబి గెస్ట్ హౌస్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో బోర్ పంపులు, వాటర్ పైప్లైన్లు మరమ్మతులకు గురైనట్లయితే వెంటనే బాగు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ లు జాను యాదవ్,బిక్కు నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ముక్కమల్ల వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

బదిలైన ఎంపీడీఓలు సొంత జిల్లాలకు
మంత్రి అధికారుల సుముఖత

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 399 మంది మండల పరిషత్తు అభివృద్ధి అధికారులకు సొంత జిల్లాలో పనిచేస్తున్న మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని ఇతర జిల్లాలకు ఫిబ్రవరి 2024లో బదిలీ చేశారు. ఈ నెల 7నాటికి ఎన్నికల కోడ్ ముగిసినందున తెలంగాణ రాష్ట్ర ఎంపీడీఓల సంఘం అధ్యక్షులు ఎం.సత్తయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నెల్లి భారతి, యాదగిరి, ఎం.శేషగిరిశర్మ, గార్లపాటి జ్యోతిలక్ష్మి, మసూద్ షరీఫ్, పద్మావతి, మేరీ, రాంరెడ్డి, మున్నయ్య సుజాత, పూజ, రామ్మోహన్ కృష్ణయ్యలు ఇటీవల రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. సీతక్క, కమిషనర్ అనితా రామచంద్రన్, ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాని కలిసి వచ్చిన జిల్లాకు (పాత జిల్లాకు) పంపుటకు కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మంత్రి, కమిషనర్, ప్రిన్సిపల్ కార్యదర్శి పాత జిల్లాకు వెనక్కి పంపుటకు సుముఖత వ్యక్తం చేశారని ఎంపీడీఓలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఇతర ఎంపీడీవోలు వారికి ధన్యవాదములు తెలిపారు.

లింగస్వామిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ- మునుగోడు

మునుగోడు నియోజకవర్గం లోని సంస్థ నారాయణపురం మండల కేంద్రా నికి చెందిన ఫొటోగ్రాఫర్ లింగ స్వామి పై ముక్కుమ్మడి దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధ`వారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్స్ మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తిలో ఉన్న మమ్మల్ని సెల్ ఫోన్ లో చిత్రీకరించలేదని మాపై దాడి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు మాధగోని సైదులు, ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న, గౌరవ అధ్యక్షులు పొట్ల పల్లి యాదయ్య, జాజుల లింగస్వామి,ఉపాధ్యక్షుడు నిమ్మల నాగర్జున,కోశాధికారి నూకల లింగస్వామి, రావిరాల కుమారస్వామి, కోణం మురళి, విజయ్,శ్రీశైలం, రావుల శ్రీను,, వసంతు, మల్లికార్జును, రమేష్ నరేష్ స్వామి, వినయ్ ,తదితరులు పాల్గొన్నారు .

వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టాలి

నేరేడుచర్ల:వ్యవసాయాధికారులు నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తనిఖీలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల సరేందర్ రెడ్డి అన్నారు. నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ.. గత ఏడాది కరువు పరిస్థితుల దృష్ట్యా, కష్టకాలంలో ఉన్న రైతన్నలు నష్టపోకుండా ఉండడానికి, అధిక దిగుబడినిచ్చే వరి విత్తనాలను వ్యవసాయ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా నిరంతర తనిఖీలు చేసి, రైతన్నలు నష్టపోకుండ కాపాడాలన్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బ్యూటీ, హెల్త్‌కేర్ కోర్స్‌లో ఉచిత శిక్షణ

నల్గొండ కలెక్టరేట్ :దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రం, మహిళా ప్రాంగణం యందు బ్యూటీ, హెల్త్‌కేర్ కోర్స్ లో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని జిలామేనేజర్ ఎ. అనిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతిలో పాస్ లేదా ఫెయిల్ అయిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. స్టడీ సర్టిఫికెట్స్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఈనెల 18 లోపు దుర్గాబాయి మహిళ శిశువికాస కేంద్రం, మహిళా ప్రాంగణం నందు సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 76600 22517 ను సంప్రదించాలని పేర్కొన్నారు.



విద్యతోపాటు వికాసం అవసరం

- చైర్ పర్సన్ తోకల చంద్రకళ

నవతెలంగాణ - చండూరు

నేటి విద్యార్థులు విద్య తో పాటు వికాసాన్ని పెంపొందించుకోవాలని స్థానిక చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు. బుధవారం విద్యా సంవత్సరం మొదటి రోజున చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను ఉపయోగించు కోవాలని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో పాటు, ఉత్తమ ర్యాంకులు సాధించాలన్నారు. అనంతరం దుస్తులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మేనేజర్ అరుణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ విజయ, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం, అరుణ, టిఎంసి సరిత, మమత, వాసంతి, నరసింహారావు, సైదులు, నాగరాజు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, యాదయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పురస్కారాలు

నవతెలంగాణ- శాలిగౌరారం

పదోతరగతి పరీక్షల్లో 10జీపీఏ సాధించిన మండలంలోఇన పెర్కకొండారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి సాయిగణేష్ ,ప్రవిశిక కు రవీంద్రభారతి, హైదరాబాద్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలోప్రతిభా పురస్కారాలు అందజేశారు. పాఠశాలకు శ్రేష్ఠ పాఠశాల ప్రతిభా పురస్కారం అందజేశారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను,ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులను, తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను అభినందించారు.



పీఏసీఎస్ కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం చైర్మెన్ సుంకరి మల్లేశ్ గౌడ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బ్యాంకు ఆదాయ ,వ్యయ నివేదికలు పరిశీలించి ఆమోదించారు. సంఘంలో రైతులకు కావలసిన ఎరువులు, విత్తనములు అందుబాటులో ఉంచాలని తీర్మానించారు .ఈ సీజన్ లొ రైతుల ఖాతాల్లో16 కోట్ల రూపాయలు జమచేసినట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మెండే సైదులు , డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వీరేశంకు ఆహ్వానం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును ఆహ్వానించారు. ఈ నెల 16, 17 తేదీలలో ఆలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వీరేశంకు వివరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు. ఆహ్వానించిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నూకల రఘునందన్ రెడ్డి, ప్రతినిధులు నారి రామచంద్రయ్య, ఆరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నల్గొండ కలెక్టరేట్ :భారత వైమానిక దళంలో అగ్ని వీర్వాయుగా అగ్ని పథ్ పథకం క్రింద చేరుటకు అవివాహిత పురుష, స్త్రీ అభ్యర్థుల నుండి భారత వాయు సైన్యం ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. పద్మ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు జూలై 8 నుండి జూలై 28 వరకు అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి 18 అక్టోబర్ న పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. జూలై 3న 2004 నుండి 03 జనవరి 2008 మధ్య జన్మించిన వారు దరఖాస్తు చేసుకొనడానికి అర్హులని తెలిపారు. వివరాలకు http:agni-pathvayu.cdac.in ను సంప్రదించాలని తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని, చిన్న పిల్లలను ఎక్కడా కూడా పనులు చేయించరాదని, బాల కార్మికులుగా తయారు చేయరాదని పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వై సత్యనారాయణ రెడ్డి డిసి బట్టు మధు క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్ క్లబ్ సభ్యులు ఎస్కె యూసుఫ్, ఉప్పాల లక్ష్మారెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



ఘనంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం దంపతులు రాఘవరెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రజెండాతో దోపిడీ వ్యవస్థ అంతం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

దేశంలో దోపిడీ పోవాలన్న ప్రజల బతుకుల్లో మార్పు రావాలన్నా, అందరికీ విద్యా, వైద్యం, అందాలన్నా, గూడు,కూడు, భూమి దక్కాలన్నా ఎర్రజెండాతోనే సాధ్యమని, ప్రజలంతా పెద్దఎత్తున ఎర్రజెండాను(సీపీఐ(ఎం)ను ఆదరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు.బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణంలో పార్టీ సభ్యులుగా చేరిన వారితో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలందరికీ ఇవ్వాలని,అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ బడులను బలోపేతం చేసి బడులకు సరైన బడ్జెట్ కేటాయించాలని కోరారు.ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడపాలన్నారు.నిత్యం ప్రజల సమస్యలపై, కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం)ను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు.ప్రజాఉద్యమాలను మరింత ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల నాయకులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - నిడమనూరు

మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. రంజిత బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తు చేయుటకు ఈ నెల 15 సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాల సమయాల్లో అందించాలని కోరారు. పూర్తి వివరాలకు పాఠశాల సప్రదించలని సూచించారు.

వడపర్తిలో ఘనంగా జయశంకర్ బడిబాట



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమికోన్నత పాఠశాల వడపర్తి లో రీఓపెనింగ్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ ఎలిమినేటి క్రిష్టారెడ్డి హాజరై, విద్యార్థులకు పెన్సిల్,పెన్నులు, నోటుబుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. పిల్లలకు ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ గుర్రం రాజు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మేడబోయిన పద్మ, ఉపాధ్యాయులు శైలజ, స్వరూప,ఉపేంద్రా దేవి, రమేష్, విద్యాభిమానులు రమేశ్, జంగయ్య, సురేష్, సత్తయ్య రమేష్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ సంబరాలు

నల్గొండ కలెక్టరేట్ :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగాబుధవారం టీడీపీ నల్గొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్వి. యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని దేవరకొండ రోడ్, సాగర్ రోడ్, క్లాక్ టవర్ సెంటర్ లో కేక్ కటింగ్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నాయకులు ఆకునూరి సత్యనారాయణ, ఎంకేఐ. సిద్ధిక్, గోగుల నాగరాజు, జంపాల చంద్రశేఖర్, బొంత రమేష్, పాలడుగు నాగరాజు, గంగాధర్ స్వరాజ్, కాంచనాపల్లి క్రాంతి కుమార్, బుర్గ రమణయ్య, మహేశ్వర్ రావు, వెంకట్ రావు, శ్రీనివాస రావు, కృష్ణ రెడ్డి, సుబ్బారావు, పెద్దన్న, దండెంపల్లి శంకర్, శ్రీనివాస చారి, ఆరేళ్ళ కొండల్, భూతం వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నిడమనూరు:ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని మండల నోడల్ అధికారి లావురి వెంకన్న అన్నారు. బుధవారం మండలం లోని తుమ్మడం ఇండ్ల కోటయ్య గుడెం గ్రామాల్లోని జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్నివసతుల కల్పించి ఉచితంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండమ్మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 13 గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన చిమ్మిరాజు, గోనే కనకయ్య, గోనె యాదగిరిలకు సంబంధించిన 13 గొర్రెలు బుధవారం కుక్కల సామూహిక దాడిలో మృతి చెందాయి.సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని బాధితరైతులు వాపోయారు.తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

విద్యార్థినికి ఎమ్మెల్సీ అభినందనలు



నవతెలంగాణ- హాలియా

జాతీయస్థాయిలో మెయిన్స్ లో 44 ర్యాంకు సాధించిన చల్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కోరేపాక శ్రీజని బుధవారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యలో ఇంకా ఎంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.పోటీ పరీక్షల్లో మన సత్తా చాటి ర్యాంకులను సాధించడం సాధారణ విషయం కాదని అందుకు ఎంతో పట్టుదల, శ్రద్ధ, అంతకు మించిన ప్రణాళిక కూడా ఉండాలన్నారు.

మోడల్ పాఠశాలలో ఉద్యోగావకాశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో ఇంగ్లిష్, గణితం బోధించుటకు పోస్టులు కాలీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ ప్రమీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్టులకు సంబంధిత పోస్టులో ఇంగ్లీషు మీడియంలో డిగ్రీ పూర్తి చేసి బీఈడీ మరియు టీఈటీ అర్హత పొంది ఉండాలని, పై అర్హతలు గల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు ఒక జిరాక్స్ సెట్‌తో ఈ నెల 15వ తేదీన సంప్రదించాలని, అదే రోజు డెమో, ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని, వాటి ఆధారంగా ఉద్యోగం ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు.

లక్ష్యాలను స్వయంకృషితో సాధించాలి

- కలెక్టర్ హనుమంతుకె.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



లక్ష్యాలను స్వయం కృషితో సాధించాలని కలెక్టర్ హనుమంత్ కే జెండగే విద్యార్థులకు సూచించారు.బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదికి పది (10/10) జీపీఏ సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 68 మంది విద్యార్థులకు ఆయన మెమొంటోలు ప్రదానం చేసి మాట్లాడారు .ఈరోజు జరుగుతున్న ఈ కార్యక్రమం రాబోయే విద్యార్థులకు స్ఫూర్తిగా ఉంటుందన్నారు. పదికి పది సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అందిసున్నానని తెలిపారు.వ్యక్తిత్వ వికాసంపై శ్రద్ధ పెట్టాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి సారించాలని అన్నారు. మీరు నచ్చిన రంగాలలో అభివృద్ధి చెందాలని, విజయం సాధించడానికి లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, స్వయం కృషితో సాధించాలని ఉద్బోధించారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రజల ఆరోగ్యానికి ఒక చిహ్నంగా నిలిచిందన్నారు.స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఒక జీవితాన్ని ప్రసాదించాలనే ఉద్దేశంతో మానవతావాదాన్ని చాటేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. అందులో భాగంగా విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పనులు చేపట్టడం ప్రశంసనీయమన్నారు.డీఈఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇది స్ఫూర్తివంతమైన కార్యక్రమమన్నారు. 31 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పదికి పది సాధించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ స్టేట్ మెంబర్ ఆర్.మహేందర్‌రెడ్డి,రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్‌చైర్మెన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మెన్ సద్ది వెంకటరెడ్డి, డైరెక్టర్లు కొడారి వెంకటేశ్ యాదవ్,జంపాల అంజయ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక

- అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



2024-25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. బుధవారం క్రెడిట్ కార్యాలయంలో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ 3,5, 8 తరగతులకు గాను జిల్లాకు 31 సీట్స్ కేటాయించిందని జిల్లాలో 3వ తరగతికి సంబంధించి 110 దరఖాస్తులు, 5వతరగతికి 126 దరఖాస్తులు అలాగే 8వ తరగతికి 94 దరఖాస్తులు మొత్తం 330 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థుల కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లాటరీ పద్ధతి ద్వారా 3వ తరగతిలో 16 మంది, 5వ తరగతిలో 8 మంది అలాగే 8వ తరగతిలో 7 మంది మొత్తం 31 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. శంకర్, సూపరిండెంట్, శ్రవణ్ కుమార్, డి.ఈ.ఓ కార్యాలయ సూపరిండెంట్ పార్థ సారథి, గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు అయినారు.

రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు కుటుంబసభ్యులను, హైదరాబాద్‌రామోజీ ఫిలిం సిటీలోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు.రామోజీరావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.రామోజీరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ,రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చిలుక మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర బంధానికి అడ్డొస్తుందని పసిపాప హతం !

నవతెలంగాణ-చివ్వెంల



వివాహేతర సంబంధానికి అడ్డొస్తుందనే నెపంతో 22 నెలల పసి పాపను హతమార్చిన ఘటన మండలంలోని ఐలాపురం గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన మోత్కు విజయ, సాయిలు దంపతుల కూమార్తె రమ్య అలియాస్ నవ్యశ్రీ(23)ని గుండారం గ్రామస్తుడు అయిన కటకట లక్ష్మణ్‌కు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఇద్దరు కూతుళ్లు ఆరుణ్య(4), చిన్న కూతురు మాహాన్వి(22నెలలు) ఉన్నారు. సుమారు 7 నెలల నుండి రమ్య గుండారం గ్రామానికి చెందిన బొల్లెంక అరవిందరెడ్డితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. 20 రోజుల క్రితం రమ్యను, ఆమె ఇద్దరు కూతుళ్లను, బొల్లెంక అరవిందరెడ్డి తీసుకొని అయిలాపురం గ్రామంలో ఉంటున్నారు. ఈ క్రమంలోనే రమ్య చిన్న కూతురు మాహాన్వి ఈ నెల 11న మంగళవారం తీవ్ర గాయాలతో మృతి చెందింది. తనకు అడ్డం వస్తుందనే అరవిందరెడ్డి మాహాన్వి తలను నేలకు కొట్టి చంపినాడని రమ్య మేనత్త కటికల గంగమణి ఫిర్యాదు ఇచ్చినట్టు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి సీఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-చౌటుప్పలరూరల్

చౌటుప్పల్ కేంద్రంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. తేదీ 1.10.2023 నుండి 31.3. 2024 జమ,ఖర్చులకు ఆమోదం తెలిపారు.అంచనా బడ్జెట్, సంఘం బ్యాలెన్స్ షీట్లను ఆమోదించారు.సంఘం ద్వారా 14 వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 2,22,342 క్వింటాళ్ల వరిధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్యగౌడ్ డైరెక్టర్లుశేఖర్‌రెడ్డి, రూపమ్మ, కృష్ణ,వెంకటయ్య, శ్రీశైలం, పద్మ, వెంకట్‌రెడ్డి, సాయిలు, సూరనాయక్,బాలరాజు, శశిధర్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు కృష్ణారెడ్డి,సంజీవరెడ్డి,సత్యం, పాండు రెడ్డి, కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

నన్ను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- మహిళా ఆవేదన

నవతెలంగాణ- శాలిగౌరారం



నా భూమిని కబ్జా చేసి, నన్ను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన ఎంపల్ల సంధ్యారాణి కోరారు. బుధవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ నా భూమిని ఎంపల్ల చంద్రారెడ్డి ,ఎంపల్ల పురుషోత్తం రెడ్డి అక్రమంగా కబ్జా చేశాడన్నారు. తన వ్యవసాయ భూమిని తనకు కాకుండా చేస్తున్నాడని ఆమె ఆరోపించారు. గత కొన్నేళ్లుగా తన భూమిని ఎంపల్ల చంద్రారెడ్డి పురుషోత్తం రెడ్డి లీజుకు తీసుకొని కొంతకాలం సేద్యం చేసుకుని ఇప్పుడు ఆ భూమి తమదని ఇద్దరు కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. బుధవారం రోజు మా భూమిని మా జీతగానితో కలిసి దున్నుతుండగా చంద్రారెడ్డి ,పురుషోత్తం రెడ్డి ఇరువురు మూకుమ్మడిగా వచ్చి మా జీతగానిపై దాడి చేశారన్నారు. ఈ భూమి విషయంలో గ్రామంలోని పెద్దమనుషుల పలు మార్లు మాట్లాడినప్పటికీ తను వారి మాటలు వినిపించుకోకుండా నానా రకాల మాటలతో దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. నాకు చట్ట ప్రకారంగా ఉండవలసిన పట్టా పాస్ బుక్కు పహానిలు ఈసీ తదితర రెవెన్యూ రికార్డు మొత్తం కూడా ఉందన్నారు. అయినప్పటికీ కూడా నాపై దౌర్జన్యం చేస్తూ ఆడపిల్లనని కూడా చూడకుండా రెండు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈవిషయంపై శాలిగౌరారం పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు మమ్ములను వారి నుండి కాపాడి, తగిన న్యాయం చేయాలని కోరారు.

చౌటుప్పల్ చేనేత సంఘం అధ్యక్షులు అక్రమాలపై ఫిర్యాదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుల అక్రమాలపై నిలదీసినందుకు మాపై దాడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తూ చేనేత సహకార సంఘం పారిశ్రామికవేత్తలు పర్సన్ ఇన్‌చార్జి కందగట్ల భిక్షపతి పాలకవర్గ సభ్యులపై విచారణ జరిపించి వెంటనే తొలగించాలని కోరుతూ బుధవారం చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత ఏడీ ఆదేశాల మేరకు కొత్త వాటాలను నమోదు చేసుకోవాలని సూచించారు.కానీ అక్రమంగా చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి, పాలకవర్గ డైరెక్టర్లు ఇష్టానుసారంగా వాళ్ళ కుటుంబ సభ్యులను కొత్త వాటాధనంగా సభ్యులను చేర్చుకుంటున్నారని ఆరోపించారు.ఇదే విషయాన్ని మేము ప్రశ్నిస్తే మమ్మల్ని మాపై దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. కార్మికుల వాటాధనంతో నడుస్తున్న చేనేత సహకార సంఘాన్ని ఈ పాలకవర్గ సభ్యులు దోచుకొని సర్వ నాశనం చేశారని తెలిపారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ పారిశ్రామికులు గోశిక నరసింహ,లక్ష్మయ్య భాస్కర్, నర్సింహ, జెల్లా నారాయణ, సుంకి రవికుమార్, కర్నాటి జనార్ధన్, వడ్డేపల్లి సత్యనారాయణ, గోలి శ్రీను,భాస్కర్,అప్పం జనార్ధన్, జెల్లా శ్రీనివాసులు, చేనేత పారిశ్రామిక సంఘం నేతలు గోశిక స్వామి, గుర్రం నరసింహ, వనం ధనంజయ,రవి, భిక్షపతి, పురుషోత్తం, లక్ష్మీనరసింహ, నరహరి, రుద్ర యాదగిరి ,ఆనంద్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



మైనారిటీ గురుకుల కళాశాల మంజూరు చేయిస్తా

- ఎమ్మెల్యే బాలునాయక్

నవ తెలంగాణ- దేవరకొండ

పట్టణంలో త్వరలో మైనారిటీ గురుకుల కళాశాల మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాబు నాయక్ హామీ ఇచ్చారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్థితిగతులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలకు త్వరలో నూతన భవనం నిర్మించి కావలసిన మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫాం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లీ నర్సింహ, ఎంపీపీ జాను యాదవ్, మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, ఎంఈఓ మంత్రు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖాక ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే నిరంతర సాధనతో బ్లాక్‌బెల్ట్ సాధించొచ్చు

- ప్రముఖ సినీ హీరో కరాటే లెజెండ్ హన్షీ డా.సుమన్ తల్వార్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్




కరాటే నిరంతర సాధనతో బ్లాక్‌బెల్ట్ సాధించొచ్చని ప్రముఖ సినీ హీరో కరాటే లెజెండ్ హన్షీ డా.సుమన్ తల్వార్ అన్నారు.ఈనెల 11వ తేదీన బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా విద్యార్థినీ విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు.ప్రముఖ సినీ హీరో కరాటే లెజెండ్ హన్షీ డా.సుమన్ తల్వార్ కలర్ బెల్ట్ ,సర్టిఫికెట్స్ అందజేశారు.తదుపరి షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకారావు హన్షి డా.సుమన్ తల్వార్‌ను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే సాధనతో శరీర అవయవాలు గట్టిపడడమే గాకుండా మనోధైర్యం పెరుగుతుందన్నారు.అనంతరం ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.సుమన్ షోటోఖాన్ ఫౌండర్ బూడిద సైదులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం గాని సాయంత్రం ఏకాగ్రతతో సాధన చేయాలన్నారు. నరాల సాత్విక్,నరాల ఆరో, రాశిక శివతేజ, కట్ట రుత్విక్ రెడ్డి , బోడ ప్రీతంకాంత్ ఎల్లో బెల్ట్ సాధించారన్నారు. నరాల సైదులు - స్వప్న,నరాల శ్రీను - రేణుక,కట్ట రఘుమారెడ్డి - లావణ్య,రాశిక నగేష్ -మౌనిక,బోడ లక్ష్మీకాంత్ - పావని, హన్షి డా.సుమన్ తల్వార్ షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్,డైరెక్టర్ 7 డాన్ నాంపల్లి కనకారావును సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన క్రమశిక్షణ అలవడుతుందన్నారు.చిన్నప్పటి నుంచి మార్షల్‌ఆర్ట్స్ విద్యను అభ్యసించడం వలన మనోధైర్యం కలిగి ఉంటారన్నారు. కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

'ప్రైవేట్ పాఠశాలలపై ఎంఈఓకు ఇంత ప్రేమ ఎందుకో?'

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఒకటో తారీకు మిర్యాలగూడలోని కృష్ణ కాలనీలో చైతన్య స్కూల్ కు సంబంధించిన పాఠ్యపుస్తకాలు సీజ్ చేసిన విషయంలో తప్పుదోవ పట్టించే విధంగా ఎంఈఓ ప్రవర్తన ఉందని సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు, చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్, ఉప్పుతల్ల మహేష్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. శ్రీ చైతన్య స్కూల్ కి సంబంధించిన సీజ్ చేసిన పాఠ్యపుస్తకాలను రిలీజ్ చేయవలసిందిగా డీఈఓ తనని ఆదేశించారని , నిన్న ఎంఈఓ మమ్మల్ని ఎంఈఓ కార్యాలయానికి పిలిపించి మమ్మల్ని తప్పుదోవ పట్టించే విధంగా 2015 -16 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్లో ఉన్నటువంటి రిట్ పిటీషన్ని చూపించి మమ్మల్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇదే విషయంపై బుధవారం డీఈఓ భిక్షపతి దగ్గరికి వెళ్లి వివరణ కోరగా నేను రిలీజ్ చేయమని ఎక్కడ కూడా ఆర్డర్స్ జారీ చేయలేదని తెలిపినట్లు తెలిపారు. వెంటనే సీజ్ చేసిన చైతన్య స్కూల్ కి సంబంధించిన పాఠ్యపుస్తకాలని పంచనామా నిర్వహించి యాజమాన్యం వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే చైతన్య స్కూల్ వారు నిర్వహిస్తున్నటువంటి హాస్టల్స్ కి ఎటువంటి అనుమతులు లేవని డీఈవో, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తెలిపారని తెలిపారు, సంబంధిత విద్యాశాఖ అధికారి చైతన్య స్కూల్స్ సంబంధించిన హాస్టల్స్ ని కూడా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు సహకరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రారంభోత్సవం దృష్ట్యా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గార్పల్లి నందు ఉచిత ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన తో పాటు మౌలిక వసతులు సమకూర్చుటకు ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల సహకారంతో తరచుగా పాఠశాల కార్యక్రమాలపై సమీక్షించి మెరుగుకు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు పొందిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే గొప్ప వాళ్ళు కాగలిగారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం డిజిటల్ పద్ధతిలో జరిగే విద్యాబోధనను పరిశీలించారు. బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నత పాఠశాలల స్వీపర్లకు నేనే సొంత నిధులతో జీతాలు చెల్లించుటకు నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు లావూరి బాలు, వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగమణి నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మైబెలి తదితరులు పాల్గొన్నారు.

కులగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరపాలి



- సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మందుల సామెల్‌కు వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రస్తుతం రాష్ట్రంలో కులగనణ జరిపి, గ్రామపంచాయతీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు జరిపే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కి వారి యొక్క నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత జనాభా లెక్కల్లో కులగణన తోపాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతామని ఎన్నికల హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆ హామీ ప్రకారం బీసీలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం సుంకరి కిరణ్ కుమార్, మేరు సంఘం మండల అధ్యక్షుడు గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, మూల మహేష్ గౌడ్, వంగరి సోమకృష్ణ, తాళ్లపల్లి లింగయ్య, గూడూరు మధు, రామగిరి ఉపేందర్, రామగిరి మహేందర్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన నాయకులు

బొమ్మలరామారం:నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్యేగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను మంగళవారం కాంగ్రెస్ మండలనాయకులు, జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌యాదవ్, సింగల్ విండో మాజీ చైర్మెన్ మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, అంజనేయులుగౌడ్, ప్రవీణ్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, నరేందర్‌నాయక్, రాజమల్లారెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, బాలకృష్ణ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సువర్ణ ఎంతోమందికి స్ఫూర్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫ్లోరోసిస్ భాదితురాలు రమావత్ సువర్ణ తాను బతికి ఉన్నప్పుడు తనకున్న శారీరక వైకల్యం దాటుకొని అనెక చిత్రాలు గీసి ఆనంద్ మహింద్రా లాంటి పారిశ్రామికవేత్తల నోటి నుండి ప్రత్యేక అభినందనలు స్వీకరించింది. సువర్ణకు పట్టణ వాసి జలగం సుధీర్ తనకు ఉన్న పరిచయాలతో సరైన శిక్షణ ఇప్పించి, తను వేసిన చిత్రాలను విదేశాల్లోని తన మిత్రుల ద్వారా కొనుగోలు చేయించారు. కనీసం 2 సెంటీమీటర్లు కూడ కదల లేని సువర్ణ సుమారు 5 లక్షల రుపాయల వరకు సంపాదించి వృద్ధులైన తల్లితండ్రులకు ఆసరా అయింది. కొన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో సువర్ణకు సంబందించి వచ్చిన వార్త పత్రికల వివరాలు విద్యార్థులకు వివరిస్తూ వారిలో ఉన్న టాలెంట్‌ను ప్రోత్సహిస్తున్నారు. సువర్ణ గీసిన రాహుల్ గాంధి, ఇందిరా గాంధి చిత్రాలను ఫోటో తీసి, ఫ్రేం కట్టించి కోదాడ శాసన సభ్యురాలు పద్మావతిరెడ్డికి అందించగా వారు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో వాటిని విజిటర్స్ రూంలో పెట్టించారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పద్మావతి రెడ్డి స్వయంగా ఫ్లోరోసిస్ అంశం, సువర్ణ అంశం కోదాడ బహిరంగ సభలో రాహుల్ గాందికి వివరించారు.

గౌస్‌నగర్‌లో విద్యా సంవత్సర ప్రారంభోత్సవ వేడుక

- పాఠశాలకు రూ.25వేలను విరాళంగా అందజేసిన ఎలిమినేటి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ గ్రామపరిధిలో యూపీఎస్ గౌస్‌నగర్ పాఠశాలలో బుధవారం ప్రారంభోత్సవ వేడుక, తల్లిదండ్రుల సమావేశం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితాదేవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గౌస్‌నగర్ స్పెషలాఫీసర్ అంబిక మాట్లాడారు.విద్యార్థుల తల్లిదండ్రులు,పురప్రముఖులు తమ అభిప్రాయాలను తెలిపారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్క్‌బుక్స్,నోట్‌బుక్స్ అందజేశారు.పాఠశాలకు విరాళంగా రూ.25000 ఎలిమినేటి వెంకట్‌రెడ్డి అందజేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో ఉత్తమ ప్రతిప కనబరిచిన తెలుగు, సామాన్యశాస్త్రం, గణితశాస్త్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, అంజన్ కుమార్, తాజా మాజీ ఉపసర్పంచ్ సాయిరెడ్డి పోసి రెడ్డి, శ్రీకృష్ణ గొర్రెల కాపరులసంఘం అధ్యక్షులు పాక జహంగీర్‌యాదవ్, గడసందుల సత్తయ్య, పాక వెంకటేష్‌యాదవ్, భూషబోయిన నర్సింహ, భూషబోయిన శ్రీశైలం, గడసందుల కృష్ణ, నల్లమాసకుమార్, గడసందుల మధు , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-తుర్కపల్లి

జిల్లాలోని సంస్థాన్‌నారాయణపురం మండలంలో ఫొటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం తుర్కపల్లి మండలకేంద్రంలో ఫొటోవీడియో గ్రాఫర్ల సంఘం



అసోసియేషన్ అధ్యక్షుడు ద్యానబోయిన రమేశ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఫొటోగ్రాఫర్లపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. పెండ్లిండ్లకు, ఫంక్షన్‌లకు ఫొటోలు వీడియోతీసే క్రమంలో కస్టమర్ల బంధువులు కొందరుఫొటోలు తీయాలని డిమాండ్ చేస్తున్నారని, ఫొటోలు తియ్యనిపక్షంలో భౌతికదాడులకు పాల్పడుతున్నారన్నారు. భౌతిక దాడులకు పాల్పడుతుండడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఏశాలశారద,జిల్లా కార్యదర్శి ఆకుల రమేశ్,జిల్లా ప్రచారకార్యదర్శి పసుల సత్యనారాయణ, మండలఅధ్యక్షుడు ఏశాల కృష్ణ,ప్రధానకార్యదర్శి కసరబోయిననాగరాజు,కోశాధికారి భూక్యారమేశ్,ద్యానబోయిన నర్సింహులు,కొలనుపాకకొండల్,పబ్బోజు సురేందర్‌చారి,ఆకుల శ్రీనివాస్, నునావత్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వేసవికాలం సెలవుల అనంతరం మోగిన బడి గంట సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలను పంపిణీచేసి మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని గ్రామాల్లో ఉన్నటువంటి విద్యార్థులంతా కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాసులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసుకుల సుమలత, ఉపాధ్యాయులు కోర్రలోక్య నాయక్, జగదీష్, శ్రీపతిరావు, నల్ల నరసింహ, దేవకుమార్, జనార్దన్ రెడ్డి, అక్కిరెడ్డి, సైదా నాయక్, సూర్య, లింగారెడ్డి, సీతారాం, గోవర్ధన్ రెడ్డి, నరసింహారావు, నాగేంద్రమ్మ, కళమ్మ, ఉమామహేశ్వరి, రమాదేవి, కవిత, మంజుల , తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్



మండలంలోని వెలిమినేడు గ్రామంలో గల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ గ్రామశాక అధ్యక్షులు అరూరి శ్రీశైలం కోరారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మే నెలలో జరగవలసి ఉండగా, అధికారపక్షం వారు కుట్రపూరితంగా జాప్యం చేస్తూ అప్రజాస్వామిక పద్ధతి లో చైర్మెన్‌ను ,డైరెక్టర్‌ను ఎన్నుకోవాలని చూస్తున్నదన్నారు. ఇలాంటి ప్రయత్నాన్ని విరమించుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మెన్ గడ్డం సూర్య ప్రకాష్ రెడ్డి, పార్టీ నాయకులు నాతి శ్రీనివాస్, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, చిర్ర బోయిన రవి, దేవి రెడ్డి సందీప్ రెడ్డి, పైళ్ళ రాఘమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫామ్ పంపిణీ

నవతెలంగాణ- హాలియా



మండల కేంద్రంలోని అనుముల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాలెం లో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్ గారు, స్వయం సహాయక బృందాల శివర్ల కళావతి ఏపీఎం , సీసీ మద్దెల సైదయ్య , ఉపాద్యాయులు కన్నెబోయిన వెంకన్న,సోమగాని శ్రీనివాస్ ,అంగన్వాడి టీచర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే ప్రధాన లక్ష్యంగా బీపీఎస్

- డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక
- రెండు మూడు రోజుల్లో జాయినింగ్ ఆర్డర్లు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకానికి శ్రీకారం చుట్టింది.ఈ పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఒకటవ, ఐదవ తరగతి,ఎస్సీ విద్యార్థులనుఈ పథకం ద్వారా ఎంపిక చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో బి ఏ ఎస్ కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో డ్రా పద్ధతిలో విద్యార్థుల ఎంపిక పూర్తయింది. 1వ తరగతిలో ప్రవేశానికి 134 సీట్లకు గాను 313 దరఖాస్తులు వచ్చాయి. ఐదవ తరగతికి సంబంధించి 137 సీట్లకు గాను 418 దరఖాస్తులు లాగా డ్రా పద్ధతిలో విద్యార్థులను అధికారులు ఎంపిక చేశారు. 33 శాతం కోటా కింద ఒకటవ తరగతికి సంబంధించి 44 మంది అమ్మాయిలను, 90 మంది జనరల్ విద్యార్థులను ఎంపిక చేశారు. అదేవిధంగా ఐదవ తరగతికి సంబంధించి 45 మంది అమ్మాయిలను 92 మంది జనరల్ విద్యార్థులను ఎంపిక చేశారు. కాగా ఎంపికైన విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లో సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి వారికి జాయినింగ్ ఆర్డర్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ అధికారి రాజ్ కుమార్, డి ఐ రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి..

బిపిఎస్ పథకం కింద గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఇంచార్జ్ డిటిడిఓ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేశారు. మూడవ తరగతికి సంబంధించి లంబాడ కు చెందిన 83 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 49 మంది విద్యార్థులను డ్రా ద్వారా ఎంపిక చేశారు. అదేవిధంగా ఎరుకల కులానికి సంబంధించి ఆరు దరఖాస్తులు రాగా ఇద్దరిని ఎంపిక చేశారు. ఐదవ తరగతికి సంబంధించి లంబాడ విద్యార్థుల నుండి 148 దరఖాస్తుల రాగా 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అదేవిధంగా ఎరుకలకు సంబంధించి 14 దరఖాస్తులు లాగా ఇద్దరిని ఎంపిక చేశారు. 8వ తరగతికి లంబాడకు సంబంధించి 51 దరఖాస్తు లాగా 24 మందిని ఎంపిక చేశారు.ఎరుకలకు సంబంధించి 16 దరఖాస్తులు రాగా ఒక్కరిని ఎంపిక చేశారు. చెంచులకు సంబంధించి 11 సీట్లు కేటాయించగా విద్యార్థులు లేకపోవడం వల్ల 7 సీట్లను మాత్రమే భర్తీ చేశారు. 4 సీట్లు ఖాళీగా ఉన్నాయి. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి మొత్తం 114 సీట్లకు గాను 110 మంది విద్యార్థులను డ్రా ద్వారా ఎంపిక చేశారు. విద్యార్థులకు ఈనెల 20న కౌన్సిలింగ్ నిర్వహించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసి అదేరోజు జాయినింగ్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటిడిఓ లక్ష్మారెడ్డి, ఏవో



జాఫర్, సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య, శిక్షణ అధికారి అతిక్, విద్యార్థుల తల్లిదండ్రులు, గిరిజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలపై ఇంకా చిన్న చూపేనా..!

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కు సంబంధించి విద్యార్థుల ఎంపికలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖ జిల్లా అధికారి, తప్పనిసరిగా పాల్గొనాలి. అయితే ఇక్కడ మాత్రం వారెవరు కార్యక్రమంలో పాల్గొనకుండా కింది స్థాయి అధికారులను పంపించి కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా పూర్తి చేశారు. దీన్ని బట్టి ఎస్సీ, ఎస్టీలపై వీరికి ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అంటే అధికారులకు కూడా చిన్న చూపేనా అని విద్యావేత్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఒకవేళ బిజీ షెడ్యూల్ కారణంగా రాలేని పరిస్థితుల్లో కనీసం అదనపు కలెక్టర్ నైనా పంపించి ఉండాల్సిందని పలువురు విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు. వాస్తవానికి విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రవేటు పాఠశాలలో ఈ పథకాన్ని అమలయ్యే విధంగా అమలు చేస్తూ దాని నియమ నిబంధనలకు అనుగుణంగా కనీసం నెలకు మూడు సార్లలయినా ఉన్నతాధికారులు పర్యవేక్షణ, తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడ పర్యవేక్షణ లేకపోవడం వల్ల గత సంవత్సరం సీట్ల పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సంబంధిత పాఠశాల యాజమాన్య వారు అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులకు గురి చేశారు. ఉన్నత స్థాయి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఆ వినతి పత్రాలను కూడా బుట్ట దాఖలు చేశారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కిల్ కింద సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ విధంగా సీట్లు ఇవ్వని పాఠశాలలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రద్దు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై గతంలోనే జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, డీఈఓ కు ఫిర్యాదు చేసినా నేటికి చర్యలు తీసుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా చట్టపరమైన చర్యలను తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి:ఎమ్మెల్యే

నవతెలంగాణ -వేములపల్లి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత సమాజ సభ్యులదేనని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ చేశిరు. అనంతరం మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందించే విధముగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జెడ్పిటిసిఇరుగు మంగమ్మ వెంకటయ్య, ఎంపీటీసీ పి వీరయ్య, ఎంఈఓ బాలాజీ నాయక్, మండల నోడల్ అధికారి లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు



సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయించిన కౌన్సిలర్

నవతెలంగాణ- హాలియా

మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి తన సొంత పైసలతో బుధవారం వీధి లైట్లు ఏర్పాటు చేయించారు. స్థానిక 11వ వార్డు నిర్మలా స్కూల్ రోడ్డు, జానారెడ్డి నగర్,రామచంద్ర నగర్ లలో ఇటీవల నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల నూతనంగా స్తంభాలు వేశారు. మున్సిపాలిటీ వారు చాలా రోజులుగా లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో బాధాచారులకు ఇబ్బంది కలగడం వల్ల ఆ స్తంభాలకు బుధవారం సొంత పైసల తో విద్యుత్ సిబ్బంది సహాయంతో వీధిలైట్లు ఏర్పాటు చేయించారు.

